# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>30.10.2025.</u>**

**<u>"Proactive Measures by NTR District Officials to Protect Residents from Flood Impact!"</u>**

🌧️ మోంథా తుఫాన్ నేపథ్యంలో — ప్రజల భద్రత కోసం ఎన్.టి.ఆర్ జిల్లా అధికారులు అప్రమత్తం!

మోంథా తుఫాన్ ప్రభావంతో మున్నేరు నదీ ఎగువ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో, వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలను ఎన్.టి.ఆర్ జిల్లా అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

👮‍♂️ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి. రాజశేఖర బాబు ఐ.పి.ఎస్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ శా ఐ.ఏ.ఎస్ గారు, మరియు స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి టి. సౌమ్య గారు మున్నేరు పరిసర ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

🚁 డ్రోన్ల ద్వారా మున్నేరు వాగు పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ, వరద నీటి స్థాయిని నిరంతరం పరిశీలిస్తున్నారు.

🏠 అదేవిధంగా, ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

🙏 ప్రజలు అధికారుల సూచనలు పాటించి అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

*** * ***